లింక్ క్లిక్ చేస్తే సొమ్ములు మాయం

జంగారెడ్డిగూడెం: తన బ్యాంకు అకౌంట్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నగదును చోరీ చేసినట్లు బాధితుడు జంగారెడ్డిగూడెంకు చెందిన పి.వసంత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హెచ్‌సీ పీసీహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం వసంత్‌కుమార్‌కు ఈనెల 14వ తేదీన ఒక నెంబరు నుంచి పాన్‌కార్డు కేవైసీ చేయాలి లేకపోతే ఎస్‌బీఐ అకౌంట్ బ్లాక్ అవుతుందని మెసేజ్ వచ్చింది. దీంతో సదరు మెసేజ్‌లోని లింక్‌ను క్లిక్ చేయగా అదే రోజు సాయంత్రం వసంత్‌కుమార్ అకౌంట్ నుంచి రూ.50 వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయగా, అక్కడ నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

పేదలకు ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం

చింతలపూడి: పేదలకు ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చును రూ.25 లక్షలకు పెంచినట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ నిర్ణయాన్ని స్వాగతించారు. ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యశ్రీ గురించి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరాడు. సుమారు 3,257 వ్యాధులను 2,285 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకుననట్లు చెప్పారు. జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్ మాట్లాడుతూ రోగులు ఆరోగ్యశ్రీతో పాటు 104ను కూడా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణాల్లో అర్బన్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి వైద్య రంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, ఎంపీడీఓ మురళీకృష్ణ, పీహెచ్‌సీ వైద్యులు డా నరేష్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కె షకీలా పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం: ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మించాలనే తన లక్ష్యాన్ని నెరవేర్చే క్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెంలో గురువారం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని, దీని వల్ల ప్రతి పేదవాడి ఆరోగ్య అవసరాలు తీరుతాయని, ముఖ్యంగా పెద్ద వైద్యాలు చేయించుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రజలందరూ స్మార్ట్‌ఫోన్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆరోగ్యశ్రీ ద్వారా అందే వైద్యసేవలను తెలుసుకోవచ్చన్నారు. వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, కౌన్సిలర్ ఎల్.వెంకటేశ్వరరావు, తడికమళ్ల మురళి, ఏపూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, కమిషనర్ భవానీ ప్రసాద్, యూపీహెచ్‌సీ వైద్యులు సల్మాన్‌ఖాన్, నాయకులు బత్తిన చిన్న, షేక్ అమీర్, పెసరగంటి త్రిమూర్తులు, గెద్దాడ శ్రీనివాస్, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్త్రీ నిధి డైరెక్టర్‌గా కృపామణి

కొయ్యలగూడెం: ఏపీ స్త్రీ నిధి రాష్ట్ర డైరెక్టర్‌గా తోట కృపామణి నియమితులయ్యారు. ఈ మేరకు స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య ఆదేశాలు జారీ చేశారు. కనకాద్రిపురం గ్రామానికి చెందిన ఆమె ఇప్పటికే కొయ్యలగూడెం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఉన్నారు. ఏలూరు జిల్లా నుంచి రాష్ట్ర డైరెక్టర్‌గా తోట కృపామణిని ఎంపిక చేశారు. ఈ అవకాశం కల్పించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, డీఆర్‌డీఏ పీడీ విజయ్‌రాజు, డీఆర్‌పీలు విజయ కుమారి, అనిత, స్త్రీనిధి రీజనల్ మేనేజర్ శశి కుమార్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

బాలుడి పట్టివేత

కామవరపుకోట: గత కొన్ని నెలలుగా కామవరపుకోటలో షాపు యజమానులను మోసం చేస్తున్న మహారాష్ట్రకు చెందిన ముఠాలోని బాలుడిని గ్రామస్తులు పట్టుకుని తడికలపూడి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని నెలలుగా ఇతర రాష్ట్రాలకు చెందిన యువకులు షాపు దగ్గరకు వచ్చి యజమానులను తికమక పెట్టి.. 500 నోటు ఇచ్చినట్లుగానే నమ్మించి, తిరిగి డబ్బులు వసూలు చేసి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గత గురువారం ఇదే తరహాలో ఒక యువకుడు సుమారు 15 షాపుల వద్ద మోసానికి పాల్పడినట్లు తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా గల షాప్ దగ్గరకు ఆ బాలుడు వెళ్లగా.. గ్రామస్తులు పట్టుకున్నారు.

బాలిక అదృశ్యం

ద్వారకాతిరుమల: సత్యసాయి ఆశ్రమంలోని ఒక బాలిక అదృశ్యంపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. వివరాల ప్రకారం... భీమవరంలోని చెక్కవారి వీధికి చెందిన 11 ఏళ్ల బాలిక సీహెచ్ పోతేపల్లి గ్రామంలోని శ్రీ సత్యసాయి అనాథ బాలికల ఆశ్రమంలో ఉంటోంది. ఈనెల 14న బాలిక ఆశ్రమం నుంచి వెళ్లిపోయిందని.. చుట్టుపక్కల వెదికినా ఆచూకీ తెలియలేదని ఆశ్రమం నిర్వాహకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ తాడేపల్లిగూడెం నందు 19 ఎ॥ & భీమవరం నందు 2,300 చ॥గ॥, 2,700 చ॥గ॥ 7,260 చ॥గ॥ Plots & ఏలూరులో 240 చ॥గ॥ ఇల్లు అతి తక్కువ ధరకు అమ్మబడును. సంప్ర : 73969 98125 [V-6345]

SERVICE

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6299]

■ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార రుణం, తక్కువ వడ్డీ, సిబిల్ అవసరం లేదు, NPA కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు, సిటీకాపిటల్ సర్వీస్, విష్ణు,87690 57367. [T-222]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2476]

WANTED

■ మా సంస్థ ద్వారా ఏలూరు, నడిపల్లి, ఫాతిమాపురం, చింతలపూడి, ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 12 గం.డ్యూటీ. సంప్ర: 9989530260 [P-772945]

■ విజయవాడ, గాంధీనగర్ నందు ఇంట్లో తోటమాలి పని చేయుటకు ఒక జంట కావలెను. వసతి సౌకర్యం మరి యు జీతం 20 వేలు. ✆ 84999 38985 [B-558]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167558]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221890]

■ కష్టలైఫ్ కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 9014885406 [HA-993]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడికేర్‌టేకర్స్, లేడినర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12583]

■ ఆడ/మగ ఎవరైనా ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ LED బల్బ్స్, డోర్ మ్యాట్స్ చేసి ఇవ్వండి వీక్లీ పేమెంట్, ఫోన్: 9491995565. [H-788257]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ వేలం ప్రకటన

ది.బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం. లి॥నెం. ఇ401- బొమ్మిడి

ఏలూరు జిల్లా. ఉంగుటూరు మండలం. బొమ్మిడి గ్రామములో గల బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘ ఆఫీసు భవనము నందు ఈ దిగువ తెలిపిన బకాయి దారులు సదరు సంఘములో ఋణము తీసుకొని తిరిగి చెల్లించనందున [illegible] డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు. ఏలూరు వారి ఉత్తర్వులు ప్రకారము ది.20.12.2023. 27.12.2023. మంగళవారం, బుధవారం తేదీలలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏలూరు సేల్ ఆఫీసర్ వారిచే బొమ్మిడి పి.ఎ.సి.ఎస్. ఆఫీసు భవనము నందు బహిరంగముగా వేలము వేయబడును కావున ఆసక్తి కలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఇ.పి.నెం.	బాకీదారు పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (ఎ౹౹.సెం)	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం రూపాయలు	వేలం వేయు తేది, సమయము
1.	2108 / 22-23	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 92/1 92/4	ఎ. 0-60 ఎ.0-75	[illegible]	రూ.11,28,288/- (+) తదుపరి వాయిదాలు ( ) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.26-12-2023 సమయం ఉ.11.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
2.	1547/ 20-21	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 95/1	ఎ. 0-57 1/2	[illegible]	రూ.1,20,712/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.26-12-2023 సమయం ఉ.12.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
3.	3493/ 22-23	[illegible]	[illegible]	[illegible]	ఎ.2.67	[illegible]	రూ.2,79,048/- (+) తదుపరి వాయిదాలు ( ) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.26-12-2023 సమయం మ.2.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
4.	3411 / 22-23	[illegible]	[illegible]	[illegible]	ఎ.1.70	[illegible]	రూ.1,06,585/- (+) తదుపరి వాయిదాలు ( ) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.26-12-2023 సమయం 4.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
5.	3410 / 22-23	[illegible]	[illegible]	[illegible]	ఎ.1.00	[illegible]	రూ.92,508/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.26-12-2023 సమయం 4.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
6.	3425 / 22-23	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 108/4, 481/1, 482/11, 482/12	ఎ.2.44	[illegible]	రూ.53,218/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.27-12-2023 సమయం 11.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
7.	3156 / 22-23	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 885/8	ఎ.0-50	[illegible]	రూ.26,518/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.27-12-2023 సమయం 11.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
8.	3391 / 22-23	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 454/4 453/3 464/1 453/2	ఎ.1-74	[illegible]	రూ.6,06,897/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.27-12-2023 సమయం 12.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
9.	1554 / 20-21	[illegible]	[illegible]	ఆర్.ఎస్.నెం. 394/1	ఎ.0-78	[illegible]	రూ.38,470/- (+) తదుపరి వాయిదాలు (–) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.27-12-2023 సమయం 12.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు

షరతులు : 1.వేలములో పాల్గొనదలచిన వారు వేలము వేయు అధికారి వద్ద రూ.10,000/- లు ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. పాన్ కార్డు మరియు ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకురావలెను.
2. [illegible]
3. [illegible]
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]

బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం
సి.ఇ.ఓ.

సం/- వెలగల నర్సిరెడ్డి
సేల్ ఆఫీసర్
డి.సి.సి.బి.తాడేపల్లిగూడెం

విర్డ్‌లో 42 మందికి వైద్య పరీక్షలు

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రిలో ఈనెల 19, 20 తేదీల్లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ హ్యాండ్ సర్జన్ డాక్టర్ భాస్కరానంద్ కుమార్ 42 మంది రోగులను పరీక్షించి, అందులో 10 మందికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు జరిపారు. శిబిరంలో భాస్కరానంద్ కుమార్‌తో పాటు వైద్యులు వి.ఆషిష్, భవ్యచంద్, హమీద్, బాలాజీ, విహారి, పీవీ నాగేంద్ర బాబు, సింధు రోగులకు సేవలను అందించారు. జనవరి మూడవ వారంలో భాస్కరానంద్ కుమార్‌చే మళ్లీ క్యాంప్ నిర్వహిస్తారని హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు తెలిపారు.

క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- అండర్–17 జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): విద్యార్థుల మానసిక వికాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గిరి జన సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం గురుకుల జోనల్ స్థాయి అండర్–17 క్రీడా పోటీలను బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అదేవిధంగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడాకారులతో పాటు ఎమ్మెల్యే బాలరాజు కూడా ఆటలు ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ క్రీడాపోటీల్లో జోనల్–2 పరిధిలో సుమారు 17 గిరిజన గురుకుల పాఠశాలల నుంచి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ బి.పెద్దిరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోర్సా పోచమ్మ, జెడ్పీటీసీ మల్ల వసంత రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు సోమగాని శ్రీనివాస్, కొప్పుల లలిత, స్థానిక ఎంపీటీసీ సున్నం సురేష్, ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కుంజా రాముడు, ఉప్పల రాంపండు, అలాగే పాఠశాలల పీడీలు, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.



జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

తడికలపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్

కామవరపుకోట: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పరిపాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మండలంలోని తడికలపూడి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగరవేసి, గ్రామానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, ఎంపీటీసీలు గంగుల కడియాలు, కొప్పర్తి లక్ష్మి, కొండపల్లి ధర్మరాజు, పెరవలి రాజు, కాశి, మడిపోయిన వెంకటేశ్వరరావు, బోట్ల రఘు, కిషోర్, కొలసి రాఘవేంద్ర పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

వృద్ధురాలి మృతదేహం గుర్తింపు

పోలవరం రూరల్: పట్టిసం రేవు గోదావరి నదిలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించినట్లు పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. వీఆర్‌వో వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నది ఒడ్డున ఉన్న మృతదేహాన్ని గుర్తించగా, ఆమెకు సుమారు 60సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిందా? అన్న విషయంపై దర్యాప్తు చేస్తున్నారు.